పాండవుల గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

- కలెక్టర్ రాహుల్ శర్మ
- ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ట్రెక్కింగ్

గుట్టపైకి ఎక్కుతున్న కలెక్టర్, ఎస్పీ

రేగొండ, సెప్టెంబర్ 29 : పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు చేపట్టనున్న ట్లు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పాండవు ల గుట్టను సందర్శించి, ట్రెక్కింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం సాంస్కృతిక, చారిత్రక ప్రాము ఖ్యతను దృష్టిలో ఉంచుకొని పర్యాటకు లను ఆకర్షించేలా ముఖ్యమైన కార్యాచ రణ ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు మౌలిక సదుపా యాలు కల్పన, రోడ్లు, పార్కింగ్ స్థలాలు, రిసార్ట్స్ ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటకులు రాత్రి బసచేసేందుకు కాటేజీ తదితర సౌకర్యాలు కల్పించేందుకు చర్య లు చేపట్టనున్నట్లు తెలిపారు. పాండవుల గుట్ట అద్భుతమైన పర్యాటక ప్రాంతమని, దీన్ని అభివృద్ధి చేయడానికి మంచి అవకా శం ఉందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి జరిగితే స్థానిక యువతకు ఉపాధి అవకా శాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాంతం ప్రాముఖ్యత గురించి పర్యాటక శాఖ ద్వా రా విస్తృత ప్రచారం చేస్తామని, అలాగే సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సవాలు ని ర్వహిస్తామని పేర్కొన్నారు. పర్యాటకుల కోసం ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించ డానికి ప్రతిపాదనలు తయారు చేస్తామ న్నారు. సందర్శించిన పర్యాటకులు గుర్తు గా తీసుకెళ్లడానికి స్మారక వస్తువులు, హస్త కళలు అందించే స్టోర్లు ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. ఈ విధంగా చర్యలు తీసుకుంటే పాండవుల గుట్ట పర్యాటక కేం ద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆ ర్వో శ్రీనివాస్, ఆర్డీవో మంగీలాల్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

విద్యార్థులను సన్మానిస్తున్న పీఆర్టీయూ సంఘం బాధ్యులు

చిట్యాల, సెప్టెంబర్ 29 : చిట్యాల మండల పరిధిలో 2023 –24లో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ పాఠశాలల విద్యార్థులకు పీఆర్ టీయూ టీఎస్ ఆధ్వర్యంలో జూకల్ ఉన్న త పాఠశాలలో ఆదివారం ప్రతిభా అవా ర్డులు అందజేశారు. మండలంలోని బా వుసింగ్‌పల్లికి చెందిన అజ్మీరా సమ్మయ్య(రిటైర్డ్ ఉపాధ్యాయులు) స్మారకార్థం అత డి కుమారులు డా.అజ్మీరా రామ్ కిషన్(డిప్యూటీ కం ట్రోల్ ఆఫ్ డ్రగ్స్ ఆఫ్ ఇండి యా) ఆధ్వర్యంలో కార్య క్రమం నిర్వహించినట్లు సం ఘం మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీ యూ టీఎస్ జిల్లా జనరల్ సెక్రటరీ కుసు నపు కిరణ్ కుమార్, గెజిటెడ్ హెచ్‌ఎంలు ఝాన్సీరెడ్డి, ఊర్మిళారెడ్డి, గిరగాని కృష్ణ, సుమలత, మండల ప్రధాన కార్యదర్శి సుదం సాంబమూర్తి, లింగయ్య, పావని, చిలకమారి సదానందం, విజయశాంతి, బండి ప్రసాద్, పంచిక భగవాన్‌రెడ్డి, హరి ప్రసాద్, బండి ప్రసాద్, పున్నం రవీందర్, విజయసాగర్ పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాల అమలులో అధికారులు విఫలం

తాడ్వాయి, సెప్టెంబర్ 29 : ములుగు జిల్లాలో 5వ షెడ్యూల్డ్ భూభాగంలో ఉన్న 9 మండలాల్లో ఆదివాసీ చట్టాలను అమ లు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందని తుడుందెబ్బ(ఆదివాసీ హ క్కుల పోరాట సమితి) జిల్లా ఉపాధ్యక్షు డు పాయం కోటేశ్వర్‌రావు ఆరోపించారు. మండలకేంద్రంలో ఆదివారం సంఘం మండల అధ్యక్షుడు మొకాళ్ల వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోటేశ్వ ర్‌రావు మాట్లాడారు. తొమ్మిది మండ లాల్లో కోయ, నాయక్‌పోడ్, చెంచు, రాజ్ గోండు, గుట్ట కోయ ఆదివాసీలు నివసిస్తు న్నారన్నారు. 1/70, పెసా మొదలగు కేం ద్ర చట్టాల అమలును అధికారులు పట్టిం చుకోకపోవడంతో ఈ భూభాగంలో అక్ర మ వలసదారులు వనరులను దోపిడీ చే స్తున్నారని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతా నికి చైర్మెన్‌గా ఉన్న కలెక్టర్ ఆదివాసీ చట్టా లను అమలు చేయడంలో విఫలమయ్యా రని ఆరోపించారు. ఇప్పటికైనా ఆదివాసీ చట్టాల ఉల్లంఘన జరుగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశం లో విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కొర్నిబెల్లి గణేశ్, కొప్పుల జగన్, మోహన్‌రావు, రవి, నవీన్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న తుడుందెబ్బ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

సర్టిఫికెట్స్ పోయినవి
కట్కూరి శివరాం, S/o రామ్మూర్తి, వయస్సు: 37, వృత్తి: ప్రైవేట్ జాబ్ , R/o H.No: 1-9-458, జులై వాడ, HNK, T.S. సుబేదారికి బైక్ పై వెళుతుండగా మార్గమధ్యలో నా SSC-R.No. 068826, ఇంటర్మీ డియట్ Reg. No. 4464151 ఒరిజినల్ Memo సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికినయెడల వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్ర:
Call: 9959459955

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I ADDAGATLA GNYANESHWARI W/o ADDAGATLA GNANESWAR R/o H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G. Has changed my name to ADDAGATLA GNANESWARI W/o ADDAGATLA GNANESWAR H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వాజేడు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ పిచ్చిమొక్కలతో ఉన్న పరిసరాలు

సర్కారు కార్యాలయాల్లో స్వచ్ఛత కరువు

- పిచ్చిమొక్కలతో నిండిన పరిసరాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఎంపీడీవో కార్యాలయంలో సంచరిస్తున్న కుక్క

వాజేడు, సెప్టెంబర్ 29 : స్వచ్ఛ భారత్, స్వచ్ఛతా హీ సేవా పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్ర మాలు నిర్వహిస్తున్నా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం పరిసరాల పరిశుభ్రత కనిపించడం లేదు. మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి కార్యక్రమలు చేపట్టిన దాఖలాలు లేవు. మండలకేంద్రం లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంతోపాటు విద్యాశాఖ కార్యాలయం వెనుక భాగం, తహసీల్దార్ కార్యాలయం వెనుక, ఎస్‌బీఐ వైపు, ఎంపీడీవో కార్యా లయం వైపు ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. నిత్యం ఈ కార్యాలయాలకు పనులపై మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వస్తుం టారు. వారందరికీ ఆదర్శంగా నిలవాల్సిన అధికారులు సొంత కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా మార్చు కోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పిచ్చిమొక్కలు ఉండడం వల్ల విష కీటకాలు సంచరిస్తున్నాయి. అలాగే, ఎంపీడీవో కార్యాలయం వెనుక గేటు తెరిచి ఉండడంతో కుక్కలు సైతం కార్యాలయంలోకి వస్తున్నాయి. అలాగే, కోతులు సంచరిస్తున్నాయి. దీంతో కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎంపీడీవో క్వార్టర్, ఎంఈవో కార్యాలయం వెనుక ఉన్న పిచ్చిమొక్కలు, కర్రలు

వాజేడు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు

కోటగుళ్లలో లో పూజలు నిర్వహిస్తున్న జడ్జి శాలినీలింగం, సిబ్బంది

కోటగుళ్ల సముదాయం అద్భుతం

పరకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శాలినీలింగం

గణపురం, సెప్టెంబర్ 29 : కోటగుళ్ల నిర్మాణం అద్భుతమని పరకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శాలినీ లింగం అన్నారు. ఆదివారం పరకాల సివిల్ కోర్టు ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఆమె కోటగుళ్లను సందర్శిం చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన కట్టడాలను భావితరాలకు అందించాలన్నారు. కోటగుళ్ల సముదాయం ఎంతో విశాలంగా ఉందన్నారు. రామప్పను పోలిన విధంగా ఉన్న ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు.

నేడు గారెపల్లి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

కాటారం, సెప్టెంబర్ 29 : మండలంలోని గారెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈవో ఎడ్ల సతీశ్ తెలిపారు. సంఘం అధ్యక్షుడు తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభ మయ్యే సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మండల కేంద్రంలో ప్రజావాణి నిర్వహించాలి

సుకుమార్

మంగపేట, సెప్టెంబర్ 29 : జిల్లా కేంద్రంలోని కలెక్ట రేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మారు మూల గ్రామాల ప్రజలు వెళ్లలేని పరిస్థితి నెలకొన్న దృష్ట్యా ప్రతి మండల కేంద్రంలో కూడా ప్రజావాణి నిర్వహించేలా కలెక్టర్ చొరవ చూపాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాజమల్ల సుకుమార్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం మాట్లాడుతూ మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలు జిల్లా కేంద్రానికి 70 నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమమానికి వెళ్లలేక పోతున్నారని తెలిపారు. అందుకే మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి ఏర్పాటు చేసి, వినతులు స్వీకరించాలని కోరారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

కాళేశ్వరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాళేశ్వరం, సెప్టెంబర్ 29 : కాళేశ్వరంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో 2008–09లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 15 ఏళ్ల తర్వాత ఆది వారం ఇదే గ్రామంలో కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు. ఒకరినొకరు పలుకరించుకొని ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యా ర్థుల సమ్మేళనం ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగుల సంతోష్, శ్రీరాముల హన్మంత్, కంకణాల నాగ రాజు, రేవెల్లి నాగరాజు, షాజహాన్, నగునూరి కల్యాణి, రేవెల్లి రమ్యశ్రీ, శృతి, స్వప్న, రమేశ్, రవీందర్ పాల్గొన్నారు.

సీతక్క పేరుతో దౌర్జన్యం చేస్తే సహించేది లేదు

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మంగపేట సెప్టెంబర్ 29 : మండ లంలోని కమలాపురంలో మంత్రి సీతక్క పేరుతో దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనా రాయణ అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఉత్పత్తి నిలిచిపోయిన కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీలోని స్క్రాప్ సేకరిం చుకునే కాంట్రాక్టు పొందిన రాధా స్టీల్ సంస్థ అక్రమంగా విద్యుత్ వాడుతుందన్న సమా చారం మేరకు స్థానిక ఎన్పీడీసీఎల్ సిబ్బంది, కొందరు పాత్రికేయులు మూడు రోజుల క్రి తం ఫ్యాక్టరీలోకి వెళ్లే ప్రయత్నం చేయగా సె క్యూరిటీ గార్డులతో పాటు, ఓ కాంగ్రెస్ నాయ కుడు అడ్డుకొని దౌర్జన్యానికి దిగడం ఎంతవ రకు సమంజమని ప్రశ్నించారు. రోడ్డుపై ఓ చిరువ్యాపారి నుంచి విద్యుత్ కనెక్షన్‌ను పరిశ్ర మలోకి సరఫరా చేసుకోవడం పూర్తిగా నిబం ధనలకు విరుద్ధమన్నారు. దౌర్జన్యం చేసిన సదరు కాంగ్రెస్ నాయకుడిపై చర్యలు తీసుకో వాలని పోలీసు శాఖను కోరారు. అలాగే, అక్ర మంగా విద్యుత్ వాడుకుంటున్న రాధా స్టీల్ యాజమాన్యంపై కూడా తగిన చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, నాయ కులు చిట్టిమల్ల సమ్మయ్య, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, బుట్టో, రామకృష్ణ, రమేశ్, రవి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కంటి పరీక్షలు చేయిస్తున్న జంపన్న

ములుగురూరల్, సెప్టెంబర్ 29 : ములుగు జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు, జంపన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భూక్యా జంపన్న ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 325 మంది ప్రజలు హాజరు కాగా, హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి దవాఖాన వైద్యులు, సిబ్బంది కంటి పరీక్షలను నిర్వహించారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వరకు శిబిరం నిర్వహిం చగా ఇందులో 70 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని గుర్తించి, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచి తంగా హైదరాబాద్‌కు తరలించారు. మిగిలిన వారికి మందులను అందజేశారు. అనంతరం జంపన్న మాట్లాడుతూ శిబిరానికి హాజరైన ప్రజలు, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలి పారు. త్వరలో మరో మెగా కంటి వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు గుండారపు రాజు, అన్నారపు నాగార్జున, బాదావత్ రాజ్‌కుమార్, కొడపాక మహేందర్, నాజర్, విక్రమ్, శ్రీని వాస్, సాగర్, నేరెళ్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌ను నియమించాలి


శ్రీనివాస్‌రావుతో సభ్యులు, నాయకులు

మహదేవపూర్,సెప్టెంబర్ 29 : రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్, ఆర్టీఐ కమిషనర్‌ను వెంటనే నియమించి, సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్‌జీవో సంస్థ జాతీ య అధ్యక్షుడు అయిలి నేని శ్రీనివాస్‌రావు అన్నారు. ఆది వారం మండల కేంద్రంలోని ప్రె స్ క్లబ్ ఆవరణలో ఆయన మానవ హక్కులపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగు తున్న అకృత్యాలు, బాలికలు, మహిళలపై వేధింపులు, సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో అసౌకర్యాలపై ప్రభుత్వం చర్చించి, ప్రత్యేక అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు జీ గంగాప్రసాద్, ఎన్ గంగారామ్, పెద్దపల్లి జిల్లా చైర్మన్ మాచిడి దిలీప్, జిల్లా సెక్రటరీ కృష్ణ మూర్తి, భూపాలపల్లి జిల్లా సభ్యులు కొరిపెల్లి ప్రశాంత్, వెన్నంపల్లి మహేశ్, అంబేద్కర్ సంఘం నాయకులు లింగాల రామయ్య, మెరుగు లక్ష్మణ్, తారా చందు, మోటం వెంక టేశ్వర్లు, నరసింహస్వామి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ పటిష్టం

ఏటూరునాగారం, సెప్టెంబర్ 29 : సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ పటిష్టంగా మారుతుందని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కొత్తగా 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపులో ఇవి ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కొత్తవారు ఎవరైనా సంచరిస్తే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

రేపు రామాలయం కమిటీ ఎన్నిక

ఏటూరునాగారం, సెప్టెంబర్ 29 : రామాలయం నూతన కమి టీని మంగళవారం ఎన్నుకోనున్నట్లు కమిటీ చైర్మన్ మోడెం రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత కమిటీ ఏర్పాటు చేసి రెండేళ్లు గడుస్తు న్నందున కొత్త కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు కమిటీ ఏర్పాటు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్29 : మండల పరిధిలోని యోగితా నగర్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. యోగి తానగర్‌కు చెందిన నాగుల చందర్‌రావు(45) ఇంటి నుంచి పనిపై బయటకు వచ్చి ప్రధాన రహదారిపై వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. స్థానికులు గమనించి తీవ్రంగా గాయపడిన చందర్‌రావును 108 సాయంతో మండలకేంద్రంలోని ప్రభుత్వ దవా ఖానకు తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కాగా, ఢీకొ ట్టిన వాహనం వివరాలు తెలియాల్సి ఉంది.

ఆనందం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 29 : మండలంలోని గుమ్మళ్లపల్లిలో అనారో గ్యంతో బాధపడుతున్న కంకణాల రాజిరెడ్డిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదివారం పరామర్శించారు. అలాగే, గ్రామంలో తడండ్ల పోచయ్య, కే రాజయ్య, గారెపల్లిలో తైనేని మల్లయ్య, మద్దులపల్లిలో గడ్డం మల్లమ్మ, కొత్తపల్లిలో పాగే మల్లయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను ఓదార్చారు. స్థానిక జర్నలిస్టు రంజిత్ తండ్రి పెండ్యాల ఆనందం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు జక్కుల రాకేశ్, జోడు శ్రీనివాస్, నరివేది శ్రీనివాస్, కొండగొర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, మేడిగడ్డ దుర్గారావు, చల్ల శేఖర్, సమ్మయ్య, రాజేంద్రప్ర సాద్, బాలరాజు, రమేశ్‌రెడ్డి, రాజబాపు, కిష్టయ్య, స్వామి, రాజ్‌కు మార్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మహదేవపూర్, సెప్టెంబర్ 29 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య అన్నారు. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయ ఆవరణలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణ చర్యలు పాటించాలని సూచించారు. ఇంటి ఆవరణలో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన, అంగన్‌వాడీ టీచర్లు, జీపీ సిబ్బంది గరిగే రమేశ్, సంతోష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటేనే పథకాలు'

కాళేశ్వరం, సెప్టెంబర్ 29 : ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలంటే తమకు కమీషన్లతోపాటు పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నా రని బీఆర్‌ఎస్ మండల నాయకులు మోహన్ రెడ్డి, కాళేశ్వరం గ్రామ అధ్యక్షుడు నగునూరి రమేశ్‌గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ఆశ చూపించి మహిళల నుంచి కాంగ్రెస్ నాయకులు బలవంతంగా వసూళ్లకు పాల్ప డుతున్నారన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం రూ.100 చెల్లించి తీసుకోవాలని షరతులు విధించడం శోచనీయమన్నారు. సభ్యత్వం తీసుకోకుంటే లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపో యారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవ ర్గంలో ఇలాంటి చిల్లర రాజకీయాలు జరగడం విచారకరమన్నారు. సమావేశంలో ఓగేశ్, మేకల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ బ్రాంచ్ కార్యదర్శిగా కుమారస్వామి

బాసనపెల్లి కుమారస్వామి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 29 : తెలం గాణ బొగ్గుగని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శిగా బాసనపెల్లి కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం భూపాల పల్లి టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్య క్షుడు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో కార్యదర్శిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య మా ట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం కుమారస్వామి పనిచేస్తున్నందున అతడిని కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్ల గడువు అక్టోబర్ 15కు పెంపు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 29 : ఇంటర్మీడియట్ మొదటి సం వత్సరంలో ప్రవేశానికి గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి వెంకన్న ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఇప్పటి వరకు అడ్మిషన్ తీసుకోని వారు ఆలస్య రు సుం రూ.500 చెల్లించి ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు, ఉచితంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు.

120 లీటర్ల గుడుంబా స్వాధీనం : ఇద్దరి అరెస్టు

పట్టుకున్న గుడుంబా, బైక్‌తో ఎస్సై హరీశ్, సిబ్బంది

వాజేడు,సెప్టెంబర్,29 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తాళ్లగూడెం నుంచి అక్రమంగా మండలానికి గుడుంబా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వాజేడు ఎస్సై రుద్రరాపు హరీశ్ ఆదివారం తెలిపారు. పెద్దగొల్లగూడెం శివారులోని కోయవీరపురం క్రాస్ రోడ్డు వద్ద 163 జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తు న్న సమయంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళుతూ పోలీసు లను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని వెంబడించి పట్టుకుని, వారి సంచిలో ఉన్న రూ.48వేల విలువ చేసే 120 లీటర్ల గుడుంబాతో పాటు బైక్‌ను స్వా ధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన కారం లక్ష్మీరాం, చెరుకూరు గ్రా మానికి చెందిన మాద నాగేశ్వరరావు ఉన్నట్లు ఎస్సై తెలి పారు. వాజేడు పోలీసు స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుం బా తయారు చేసినా, అమ్మినా, రవాణా చేసినా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

మాట్లాడుతున్న జంపాల రవీందర్

ములుగురూరల్, సెప్టెంబర్ 29 : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకొని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పనికి సమాన వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ములుగులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ కార్మికులకు అనుకూలమైన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌గా చట్టాలను కుదిం చడం సరికాదన్నారు. కేంద్రం వాటిని ఉపసంహరించుకొని 44 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. న్యాయ మైన హక్కులను సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉద్య మాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐ టీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, జక్కుల అయిలయ్య, మాతం శ్యామ్‌సుందర్, పడి సారయ్య, కొక్కుల రాజేందర్, సామల రమ, జనగాం శోభ, తోట సంపత్, గుర్రం రమేశ్, శ్రీనివాస్, కొక్కుల గోపి పాల్గొన్నారు.